# రాజకీయాల్లో

# సుసుర్ణ యుగానికి తెర...

నవతరం
RNI NO. APTEL/2014/58326
తెలుగు దినపత్రిక

సంపుటి : -13 సంచిక : 78 ఎడిషన్ ఇన్‌ఛార్జ్ : నవచైతన్య శిరిగిరి
శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం రాజమండ్రి
13-01-2026 మంగళవారం వెల : 1/- పేజీలు : 4



- నిస్వార్థ రాజకీయాలకు చిరునామా
- గుండ అప్పలసూర్యనారాయణ
- శ్రీకాకుళం నేల పై పుట్టిన అరుదైన రాజకీయ మాణిక్యం
- పదవులు కాదు... ప్రజలే ఆయనకు పరమావధి
- అవినీతికి అతీతంగా నిలిచిన విలువల నాయకుడు
- ఇప్పటి రాజకీయాలకు పూర్తి విరుద్ధంగా నిలిచిన ఆదర్శం
- మంత్రి పదవిలోనూ సాధారణ మనిషిగానే జీవితం
- మాట-చర్య ఒక్కటే అన్న నమ్మకానికి మారుపేరు
- ప్రతిపక్షాలకూ గౌరవం కలిగించిన అజాతశత్రువు
- రాజకీయాన్ని సేవగా మార్చిన అరుదైన వ్యక్తిత్వం
- శ్రీకాకుళం టీడీపీకి కంచుకోటగా మలిచిన శిల్పి
- భవిష్యత్ తరాలకు రాజకీయ పాఠం -గుండ బాట



**రాజకీయాల్లో గెలుపోటములు సాధారణమే. కానీ రాజకీయాల్లో నిలిచిపోవడం అరుదు. పదవులు పోయినా పేరు నిలిచిపోయే నాయకులు చాలా కొద్ది మంది. అలాంటి అరుదైన నాయకుల్లో ఒకరు కాదు.. ఒక్కరే -గుండ అప్పలసూర్యనారాయణ. పదవులు ఆయన్ను పెద్దవాడిని చేయలేదు. ఆయన పదవులకు గౌరవాన్ని తెచ్చారు అవినీతి మరకలు లేని రాజకీయ జీవితం, మాట-చర్య ఒక్కటే అన్న నమ్మకం, ప్రజల పట్ల అపారమైన బాధ్యత -ఇవే ఆయన రాజకీయ ఆస్తులు**

(నవతరం ప్రతినిధి -శ్రీకాకుళం)

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఈ రోజు ఒక దీపం ఆరిపోయింది.
కానీ ఆ దీపం వెలుగు మాత్రం తరతరాలకు మార్గదర్శకంగా నిలుస్తోంది శ్రీకాకుళం జిల్లా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నిస్వార్థ రాజకీయ నాయకుడు, మాజీ మంత్రి, సీనియర్ తెలుగుదేశం పార్టీ నేత గుండ అప్పలసూర్యనారాయణ గారు ఇక లేరు. ఆదివారం ఆయన ఇంట్లోని బాత్రూమ్ లో జారి పడడం తో ఓ ప్రైవేట్ ఆసుపత్రి లో జాయిన్ చేయడం తో అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ వార్త తెలుసుకున్న అభిమానులు , కార్యకర్తలు రోదిస్తున్నారు.
విలువలు క్రమంగా కరుగుతున్న రాజకీయాల్లో, నిలువెత్తు నిజాయితీతో పర్వతంలా నిలిచిన నాయకుడు ఆయన. రాజకీయమంటే పదవులు, అధికారాలు, సంపాదనలే అన్న భావన పెరిగిన ఈ కాలంలో, రాజకీయమంటే ప్రజల పట్ల బాధ్యత అన్న నిర్వచనాన్ని తన జీవితం ద్వారా నిరూపించిన వ్యక్తి గుండ అప్పలసూర్యనారాయణ. ఆయన రాజకీయాల్లోకి వచ్చినది డబ్బు , పదవుల కోసం కాదు, పేరు కోసం అసలే కాదు -- కేవలం ప్రజల కోసం మాత్రమే.
1981లో శ్రీకాకుళం పురపాలక సంఘం కౌన్సిలర్‌గా రాజకీయ ప్రయాణం ప్రారంభించిన ఆయన, క్రమంగా జిల్లా రాజకీయాల్లో తిరుగులేని నాయకుడిగా ఎదిగారు. ఉపాధ్యక్షుడిగా సేవలందించిన తరువాత, 1985లో శ్రీకాకుళం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి శాసనసభ్యుడిగా ఎన్నికై చరిత్ర సృష్టించారు. 1985, 1989, 1994, 1999 ఎన్నికల్లో వరుసగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి శ్రీకాకుళం స్థానాన్ని తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా మార్చారు. శాసనసభ్యుడిగానే కాదు, రాష్ట్ర మంత్రిగా కూడా ఆయన తనదైన ముద్ర వేశారు. 1987లో కరవు మంత్రిగా,



1989లో సాంఘిక సంక్షేమం, బీసీ, ఎస్సీ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖల మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. మంత్రి పదవిలో ఉన్నా ఆయన జీవనశైలి మారలేదు. ప్రజల మధ్యే ఉండడం, సమస్యలను నేరుగా వినడం, వెంటనే స్పందించడం ఆయన రాజకీయ ప్రత్యేకత.
రాజకీయాల్లో ఆరోపణలు సహజమైనా, గుండ అప్పలసూర్యనారాయణ జీవితంపై ఒక్క అవినీతి ఆరోపణ కూడా లేదు. ఇది వ్యక్తిగత నిజాయితీ మాత్రమే కాదు -- రాజకీయాలకు ఒక ప్రమాణం. అందుకే ఆయన మాటకు రాజకీయాలకు అతీతంగా విలువ ఉండేది. రాజకీయ ప్రత్యర్థులు ఉన్నారు కానీ శత్రువులు లేరు. ప్రతిపక్షాలు సైతం గౌరవించే స్థాయిలో ఆయన వ్యక్తిత్వం నిలిచింది. తొలిసారిగా ఏర్పాటైన ఆంధ్రప్రదేశ్ శాసనసభ నైతిక విలువల నిర్ణయాల కమిటీలో సభ్యుడిగా పనిచేసిన ఆయన, తెదేపా జిల్లా అధ్యక్షుడిగా దశాబ్దకాలం పార్టీని బలోపేతం చేశారు. పార్టీ కన్నా ముందు ప్రజలే అన్న సిద్ధాంతాన్ని చివరి వరకు విడిచిపెట్టలేదు. వెనుకబడిన తరగతుల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం ఆయన గొంతెత్తారు.
కుటుంబ రాజకీయాల్లో కూడా ఆయన విలువలే మార్గదర్శకం. ఆయన భార్య గుండ లక్ష్మీదేవి 2014లో శ్రీకాకుళం ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజాసేవలో కొనసాగారు. రాజకీయాన్ని కుటుంబానికి ఆస్తిగా కాక, బాధ్యతగా చూడాలన్న దృక్పథన్ని ఆయన వారసత్వంగా అందించారు.
ఇటీవలి రాజకీయ పరిణామాల్లో పార్టీ అంతర్గత ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ, గుండ అప్పలసూర్యనారాయణ ఉత్తరాంధ్ర రాజకీయాల్లో ఒక విలువైన నేతగానే కొనసాగారు. వ్యక్తిగత అసంతృప్తులకన్నా ప్రజల ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇచ్చిన నాయకుడు ఆయన.
జనవరి 11, 2026న అరసవల్లిలోని తన నివాసంలో కింద పడటంతో తీవ్రంగా గాయపడిన ఆయనను శ్రీకాకుళంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో ఐసీయూలో చేర్చారు. జనవరి 12 నాటికి ఆయన ఆరోగ్య పరిస్థితి విషమంగా మారింది. ఈ వార్తతో జిల్లా మొత్తం దిగ్భ్రాంతికి గురైంది.
గుండ అప్పలసూర్యనారాయణ ఒక వ్యక్తి కాదు -- ఒక ప్రమాణం. రాజకీయమంటే ఎలా చేయాలి, నాయకుడు ఎలా ఉండాలి, పదవిలో ఉండి కూడా ఎలా స్వచ్ఛంగా ఉండాలి అన్న ప్రశ్నలకు ఆయన జీవితం పూర్తి సమాధానం. శరీరం ఈ లోకాన్ని విడిచినా, ఆయన పేరు, ఆయన విలువలు, ఆయన జీవితం శ్రీకాకుళం నేలపై, ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి. ఈ ప్రపంచంలో అలాంటి నాయకుడు ఒక్కరే అతనే గుండ అప్పలసూర్యనారాయణ. ఏది ఏమైనప్పటికీ ఆయన మృతి పార్టీ,ప్రజానీకానికి, ఆయన కుటుంబానికి తీరని లోటు..

# 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సమీక్ష




(నవతరం -శ్రీకాకుళం)

## - గణతంత్ర దినోత్సవానికి పక్కాగా ఏర్పాట్లు చేయాలి
## - జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లు పక్కాగా ఉండాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు పై ఆయన జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తో కలసి ఆయన జిల్లా అధికారులతో సోమవారం సమావేశం నిర్వహించారు.
జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ పరేడ్ ఏర్పాటు తగు చర్యలు తీసుకోవాలని ఎఆర్ డిఎస్పీ శేషాద్రిని ఆదేశించారు. శానిటేషన్, స్టాల్స్ మార్కింగ్, పార్కింగ్, తదితరమైన ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు తెలిపారు. వేదిక ఏర్పాటుకు మ్యాప్, రిఫ్రెష్ మెంట్స్, శకటాలు ఏర్పాటుకు సివిల్ సప్లయ్, పిడి హౌసింగ్, డిఎంహెచ్ఓ, డిఈఓ, వ్యవసాయ శాఖ, డిఆర్డిఎ, ఇరిగేషన్, ఆర్డబ్ల్యుఎస్, డ్వామా, అగ్నిమాపక శాఖ, తదితర శాఖల ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్టాల్స్ ఏర్పాటు డిఆర్డిఎ, గిరిజన సంక్షేమం, వ్యవసాయ శాఖ, అటవీశాఖ, మెడికల్, మెప్మా, ఎపిఎంఐపి, పశు సంవర్ధక శాఖ, మత్స్య శాఖ, ఎపిఈపీడిసియల్, తదితర శాఖలు ఏర్పాటు చేయాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు డిఈఓ, వేదిక ఏర్పాట్లు ఆర్ అండ్ బి ఎస్ఈ, స్పీచ్, పబ్లిక్ అడ్రస్ సిస్టం డిఐపిఆర్ఓ చూడాలన్నారు. అవార్డుల పేర్లు 13వ తేదీలోగా జాబితా పంపాలని ఆదేశించారు.
ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మణమూర్తి, అదనపు ఎస్పీ కె.వి. రమణారావు, డిప్యూటి కలెక్టర్ పద్మావతి, శ్రీకాకుళం, పలాస, టెక్కలి ఆర్డీఓలు కె. సాయి ప్రత్యూష, వెంకటేష్, కృష్ణమూర్తి, జడ్పీ సీఈవో సత్యనారాయణ హౌసింగ్ పిడి డి. రమాకాంతారావు, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్, ఆర్ అండ్ బి ఎస్ఈ సత్యనారాయణ, డిఎస్ఓ సూర్య ప్రకాష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ గడ్డెమ్మ, ఎపిఎంఐపి డిడి శ్రీనివాసరావు, సివిల్ సప్లయ్స్ డిఎం వేణుగోపాల్, ఆర్టీసీ డిఎం శర్మ, రవాణా శాఖ ఎంవిఐ గంగాధర్, డిసిఓ యశోదలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఎడిటోరియల్

# కొత్త దాడి!

ప్రపంచ రాజకీయ వేదికపై అమెరికా మరోసారి తన అసలు స్వరూపాన్ని స్పష్టంగా బయటపెట్టింది. అరవై ఆరు అంతర్జాతీయ సంస్థలనుంచి, ఒప్పందాల నుంచి వైదొలుగుతున్నట్టు ట్రంప్ ప్రభుత్వం ప్రకటించింది. ముఖ్యంగా ఐరాస ఆధ్వర్యంలోని ఐక్యరాజ్యసమితి జనాభా నిధి (యూఎన్ఎఫ్‌పిఎ) నుంచి తప్పుకోవడం, వాతావరణ మార్పులపై అంతర్జాతీయ ఒప్పంద వ్యవస్థను పక్కనబెట్టడం వంటి నిర్ణయాలు కేవలం పాలనాపరమైన చర్యలు కావు. అమెరికా సామ్రాజ్యవాద రాజకీయాలు ఎదుర్కొంటున్న లోతైన సంక్షోభానికి సంకేతాలు. చాలామంది చెబుతున్నట్టు ఇది "వెనుకడుగు" కాదు, "కొత్త దాడి."
సామ్రాజ్యవాదం తన ఆధిపత్యాన్ని నిలబెట్టుకునేందుకు ఉపయోగించే సాధనాలను మార్చుకుంటున్న దశ ఇది. అంతర్జాతీయ సంస్థలు ఇక పూర్తిగా తమ ప్రయోజనాలకు సేవ చేయడం లేదని భావించినప్పుడు, వాటిని పక్కనబెట్టి నేరుగా శక్తి, మార్కెట్, సైనిక బలంపై ఆధారపడటమే ఈ వ్యూహం. అంటే నియమాల రాజకీయానికి బదులుగా బల రాజకీయానికి మారడం.
నిజానికి ఐక్యరాజ్యసమితేమీ ప్రపంచ ప్రజల స్వతంత్ర సంకల్పానికి ప్రతిరూపం కాదు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత, సామ్రాజ్యవాద శక్తుల మధ్య జరిగిన రాజకీయ రాజీ ఫలితమది. భద్రతా మండలిలోని శాశ్వత సభ్యత్వం, వీటో అధికారం.. ఇవన్నీ ఐక్యరాజ్య సమితిని సమానదేశాల సమాఖ్యగా కాకుండా, బలమైన దేశాల ఆధిపత్య వ్యవస్థగానే చూపిస్తాయి. అయినప్పటికీ వలస విముక్తి ఉద్యమాలు, నాటి బలమైన సోషలిస్టు శిబిరం, మూడో ప్రపంచ దేశాల పోరాటాల వల్ల మానవ హక్కులు, ఆరోగ్యం, మహిళల హక్కులు, వాతావరణ పరిరక్షణ వంటి అంశాల్లో కొంత ప్రజాపక్ష పాత్ర అది పోషించాల్సి వచ్చింది. ఇదే ఇప్పుడు అమెరికాకు అసౌకర్యంగా మారింది. అమెరికా ఇప్పటికీ అతి పెద్ద సైనిక శక్తి, ప్రధాన ఆర్థిక శక్తులలో ఒకటి. అయినా అంతర్జాతీయ సంస్థల నుంచి వెనక్కి తగ్గుతోంది. కారణం స్పష్టం. ఒకప్పుడు అమెరికా చెప్పిందే అంతర్జాతీయ నిర్ణయం. ఇప్పుడు ప్రపంచ రాజకీయ సమతుల్యత మారుతోంది. చైనా, రష్యా వంటి శక్తులు ఎదుగుతున్నాయి. మూడో ప్రపంచ దేశాలూ స్వతంత్ర స్వరం వినిపిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో అమెరికా ముందు రెండు మార్గాలే ఉన్నాయి. నియమాలను అంగీకరించడం లేదా తిరస్కరించడం. అమెరికా రెండో మార్గాన్ని ఎంచుకుంది. ఇది ట్రంప్ వ్యక్తిగత మొండితనం కాదు. సామ్రాజ్యవాద రాజకీయాల్లో చోటుచేసుకుంటున్న నిర్మాణాత్మక మార్పు.
రెండో ప్రపంచ యుద్ధం తర్వాత అమెరికా తన ఆధిపత్యాన్ని సైనిక చర్యలకంటే ఈ అంతర్జాతీయ సంస్థలు, ఒప్పందాల ద్వారానే నిర్మించింది. కానీ ఇప్పుడు ఆ వ్యవస్థలే అమెరికాకు బంధనాలుగా మారాయి. అందుకే వాటిని తెంచుకోవటం, చింపేయడరా ఇదే కొత్త వ్యూహం.అంతర్జాతీయ సంస్థల నుంచి అమెరికా వైదొలగడం అంటే ప్రపంచ సమస్యల పరిష్కారం నుంచి తప్పుకోవడం మాత్రమే కాదు, వాటిని ఏకపక్షంగా, కార్పొరేట్ ప్రయోజ నాలకు అనుకూలంగా మలచుకో వాలన్న బరితెగింపుకు పూనుకోవడం. వాతావరణ ఒప్పందాల తిరస్కరణ అంటే ప్రకృతిని మరింత నిర్దాక్షిణ్యంగా దోచుకునే స్వేచ్ఛను కోరుకోవడం. యూఎన్ఎఫ్‌పిఎ నుంచి బయటపడటం అంటే మహిళల, పిల్లల, పేద దేశాల ఆరోగ్య హక్కులనుపెట్టుబడికి తాకట్టు పెట్టడం. ఇంతకాలం అమెరికా "మానవ హక్కులు", "ప్రజాస్వామ్యం", "అంతర్జాతీయ నియమాలు" అనే నైతిక తెరవెనుక తన అసలు ముఖాన్ని దాచుకుంది. ఇప్పుడు ఆ తెర కూడా అవసరం లేదన్న భావన కనిపిస్తోంది. ఇది ఆత్మవిశ్వాసం కాదు. సంక్షోభంలో పడిన శక్తి లక్షణం. డిప్లమసీ స్థానంలో దబాయింపు, సహకారం స్థానంలో బెదిరింపు.. అంటే నియమాల స్థానంలో బలమే చివరిభాషగా మారుతోంది. దీని ప్రభావం ప్రపంచమంతా పడుతుంది. "అంతర్జాతీయ బాధ్యతలు అవసరం లేదు, దేశ ప్రయోజనాల పేరుతో ఏదైనా చేయొచ్చు" అన్న సందేశం మితవాద, జాతీయవాద శక్తులకు ప్రోత్సాహం ఇస్తుంది. వాతావరణ సంక్షోభం, శరణార్థుల సమస్య, మహమ్మారుల వంటి సరి హద్దులు లేని సమస్యలకు ఏకపక్ష పరిష్కారాలు సాధ్యం కావు. అయినా కూడా అమెరికా అదే దిశలో నడుస్తోంది. అయితే, అమెరికా వెనక్కి తగ్గినచోట చైనా, రష్యా వంటి శక్తులు ఆ ఖాళీని నింపే ప్రయత్నం చేస్తాయా? అన్నది ప్రస్తుతానికి ప్రశ్నగానే మిగిలి ఉంటుంది. కాకపోతే ఒక విషయం మాత్రం స్పష్టరా ప్రపంచం ఇక ఒకేశక్తి ఆదేశాలతో నడిచే దశను దాటిపోయింది. ఈ పరిస్థితుల్లో ప్రజాపక్ష అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం చేయాలా? లేక కొత్త ఆధిపత్యాలకు తలవంచాలా? అన్న రాజకీయ ఎంపిక మూడో ప్రపంచ దేశాల ముందున్నది. ఐక్యరాజ్య సమితి సంపూర్ణ ప్రజాస్వామ్య సంస్థ కాకపోయినా, ఇప్పుడు దాన్ని వదిలేయడం సామ్రాజ్య వాదానికే లాభం.

# సీతాపురం విద్యార్థి కి ఈ.ఈ.ఎం.టి 2026 మెయిన్స్‌లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్

**నవతరం -టెక్కలి**

ఎడ్యుకేషనల్ ఎపిఫనీ సంస్థ ఆధ్వర్యంలో డిసెంబర్ 27 న నిర్వహించిన ఈ.ఈ.ఎం.టి 2026 మెయిన్స్ పరీక్షల ఫలితాలను ఆదివారం సంస్థ కన్వీనర్ శ్రీపుట్టంరాజు, శ్రీరామచంద్ర మూర్తి అధికారికంగా ప్రకటించారు.
ఈ పరీక్షలో 7వ తరగతి నుంచి 30 మంది, 10వ తరగతి నుంచి 56 మంది విద్యార్థులు మెరిట్ ర్యాంకులు సాధించి విజేతలుగా నిలిచారని తెలిపారు. 10 వ తరగతి విభాగం లో టెక్కలి మండలం సీతాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి సకలభక్తుల భరత్ స్టేట్ ఫస్ట్ ర్యాంకర్ సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తమ్మినేని పద్మావతి తెలియజేశారు. ఈ సందర్భంగా హెచ్.ఎం, ఉపాధ్యాయులు భరత్ ను అభినందించారు. ఈ విజేతకు ఫిబ్రవరి 1, 2026న విజయవాడ



గవర్నర్ పేటలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో నగదుబహుమతి 30,000, జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందజేయనున్నట్లు తెలిపారు.

# భారతీయ ఆధ్యాత్మిక శక్తి స్వామి వివేకానంద

## గాంధీ మందిరంలో ఘనంగా జయంతి వేడుకలు

**నవతరం -శ్రీకాకుళం**

భారతదేశ ఆధ్యాత్మిక వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహోన్నత స్ఫూర్తిదాత స్వామి వివేకానంద అని ఆచార్య డి.విష్ణుమూర్తి, ఉత్తమ ఉపాధ్యాయ రాష్ట్రపతి అవార్డు గ్రహీత చౌదరి రాధాకృష్ణ పేర్కొన్నారు. గాంధీ మందిరం స్వాతంత్ర్య సమరయోధుల స్మృతివనంలో వివేకానంద 164వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచానికి హైందర ధర్మం విశిష్టతను వివేకానంద తెలియజేశారన్నారు. రామకృష్ణ పరమహంస శిష్యునిగా స్వామి వివేకానంద ప్రపంచానికి స్ఫూర్తిని నింపి సజీవంగా నిలిచారని కొనియాడారు. మానవత్వపు విలువలతో పాటు ఉక్కు సంకల్పంతో భారతదేశ యువత ప్రపంచాన్ని శాసించాలనే స్వామి వివేకానంద ఆకాంక్ష నెరవేర్చేందుకు అందరూ కృషి చేయాలన్నారు. అవధాన పండితులు పైడి



హరనాథరావు మాస్టార్ స్వామి వివేకానంద గొప్పతనాన్ని కీర్తిస్తూ గేయం ఆలపించారు. ఈకార్యక్రమంలో గాంధీ మందిర ప్రతినిధులు మెట్ట అనంతంభట్లు, నక్క శంకరరావు, మహిబుల్లాఖాన్, జి.నాగేశ్వరరావు, ఈ.పద్మావతి, సువ్వారి రాజారావు, శాస్త్రి, గురుగుబెల్లి దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# "సమాజంలో రచయితల భూమిక ప్రశంసనీయం"

## -తెరవే సమావేశంలో సురంగి



**నవతరం -శ్రీకాకుళం**

తెలుగు రచయితల వేదిక ఆధ్వర్యంలో 112 వ నెల నెలవారీ కవిసమ్మేళనం తెలుగు రచయితల వేదిక అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉత్తరావల్లి నాగేశ్వరరావు, రఘుపాత్రుని వెంకట రమణమూర్తి ఆధ్వర్యంలో స్థానిక శాంతినికేతన్ కళాశాలలో ఘనశీగా నిర్వహించారు. కార్యక్రమంలో పూర్వపు సెట్ శ్రీ సి. ఇ.ఓ, విశ్రాంత కళాశాల ప్రిన్సిపల్ సురంగి మోహనరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సభ నుద్దేశించి మాట్లాడుతూ ఉత్తమ సమాజ ఆవిష్కరణ లో రచయితల భూమిక కీలకమని, తెరవే కలం వీరులు మంచి రచనలతో, మరిన్ని ఉపయోగపడే పుస్తకాలను పాఠకులకు అందించాలని కోరారు. కార్యక్రమంలో రచయిత సనపల ఈశ్వరరావు రచించిన "మన ఆధ్యాత్మిక ఙ్ఞన సంపద" అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. అలాగే తెరవే క్రియాశీలక సభ్యులు నిక్కు అప్పన్న రచించిన "నాజన్మభూమి బుడితి" అనే పుస్తకాన్ని పరిచయం చేశారు.
అనంతరం జరిగిన రచయితల సమ్మేళనంలో 19మందిళపాల్గొని "సంక్రాంతి" పండగ అంశంపై కవితాగానం చేశారు.ఆర్.వి. రమణమూర్తి,రోణంకి విశ్వేశ్వరరావు, ఉత్తరావల్లి నాగేశ్వరరావు, ఐ. ఎన్.డి.ప్రసాద్,ఇద్ది పాపయ్య, భోగెల ఉమామహేశ్వరరావు,కిల్లాన శ్రీనివాస్,నిక్కు అప్పన్న, డాక్టర్ బి.కోమలరావు,పి.వి.దుర్గా ప్రసాద్,కుప్పిలి త్రినాధ రావు,మంగిపూడి శ్రీనివాసరావు,చాడ శ్రీనివాస్, లలితా రెడ్డి,ఆర్.విజయ సాయి భాను,సోడవరం ఈశ్వరరావు, బి. జగన్నాథం, కళాశాల ప్రధానార్యులు యన్.అప్పలరాజు, తదితరులు హాజరయ్యారు. చివరిగా ప్రగతిశీల విప్లవ రచయిత "మరణం నా ఆఖరి చరణం కాదని" ఎలుగెత్తి చాటిన అలిశెట్టి ప్రభాకర్ జయంతి, వర్థంతి నేపథ్యంలో రచయిత్రి లలితారెడ్డి ఆ మహోన్నత యువ రచయిత సాహిత్యంపై సంక్షిప్తంగా మాట్లాడారు.

# ప్రతీ మొక్క దేశానికి "శ్రీరామరక్ష"

## - కాకినాడ శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ యన్వి.వేణుగోపాల్




**నవతరం -ఆమదాలవలస**

స్థానిక ఆర్ట్స్ కళాశాల రోడ్డులోగల కాకినాడ శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం విభాగం విద్యార్థులు చింతాడ గ్రామంలో వారం రోజులు పాటు ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆముదాలవలస మున్సిపాలిటీ ఎక్స్ వైస్ చైర్మన్, సీనియర్ టిడిపి నాయకులు బోర. గోవిందరావు, నీటి సరఫరా పథక అధ్యక్షులు పొదిలాపు. రాజారావు హాజరయ్యారు. ఇందులో భాగముగా కళాశాల ప్రిన్సిపల్ యన్వి.వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రతీ మొక్క దేశానికి శ్రీరామరక్షని, విద్యార్థులు సేవాభావం కలిగి, సామాజిక బాధ్యతతో సమాజానికి ఎంతోకొంత సేవ చేయాలని, వారం రోజులు పాటు చింతాడ గ్రామంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ కు వ్యతిరేకంగా ర్యాలీ, అక్షరాస్యతను పెంపొందించే విధంగా విద్యార్థులకు అక్షరాస్యత ర్యాలీ, స్వచ్ఛభారత్, క్లీన్ అండ్ గ్రీన్ మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించామని, విద్యార్థి జీవితంచాలా అమూల్యమైన ఘట్టమని, ప్రతి ఒక్కరి పట్ల మంచి నడవడికతో మెలగాలని, ప్రతి ఒక్కరు అత్యుత్తమ పౌరులుగా ఎదగాలని తెలిపారు. అనంతరం గ్రామ పెద్దలు బోర గోవిందరావు, రాజారావు మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక సేవలో పాల్గొనడం తమ చింతాడ గ్రామంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం చాలా మంచి విషయమని, ఇదే విధంగా విద్యార్థులు తమ జీవితంలో కూడా అత్యుత్తమ ఉన్నత శిఖరాలను చేరుకోవాలని, చదువు పట్ల శ్రద్ధ వహించి మంచి జీవితాన్ని పొందాలని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు, గ్రామ ప్రజల సహకారంతో రోడ్డుకు ఇరు వైపులా గ్రామంలో మొక్కలను నాటారు.
సేవాకార్యక్రమాలు ఆదిత్య డిగ్రీ కళాశాలల సెక్రెటరీ సుగుణారెడ్డి, ఆదిత్య విద్యా సంస్థల అధినేత, ఆదిత్య యూనివర్సిటీ ఛాన్సలర్ చైర్మన్ యన్. శేషారెడ్డి, డైరెక్టర్ బీఎస్.చక్రవర్తి , ప్రోగ్రాం ఆఫీసర్ ఎల్ మోహన్ రావు దుర్గా ప్రసాద్ రావులను అభినందించారు.

# జాతీయ భాష విస్తరణే హిందీ మంచ్ ధ్యేయం

## - విశ్రాంత డీఈవో బలివాడ మల్లేశ్వరరావు
## - ఘనంగా హిందీ మంచ్ క్యాలెండర్ విష్కరణ

**నవతరం -శ్రీకాకుళం**

జాతీయ భాష విస్తరణే ధ్యేయంగా హిందీ మంచ్ సంస్థ పనిచేస్తోందని విశ్రాంత డీఈవో, హిందీ మంచ్ ముఖ్య సలహాదారు బలివాడ మల్లేశ్వరరావు అన్నారు. గత 20 ఏళ్లుగా ఉత్తరాంధ్రలో రాజభాష హిందీ ప్రచారమే లక్ష్యంగా వందలాది కార్యక్రమాలు హిందీ మంచ్ సంస్థ ద్వారా చేపట్టినట్టు తెలిపారు. హిందీ మంచ్ సంస్థ శ్రీకాకుళం జిల్లాశాఖ ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్లను సోమవారం ఉదయం స్థానిక బికేస్ జూనియర్ కాలేజీలో జరిగిన కార్యక్రమంలో మల్లేశ్వరరావు ఆవిష్కరించి మాట్లాడారు. జిల్లా అధ్యక్షులు కనుగుల సత్యం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మంచ్ జోనల్ కార్యదర్శి కోనే శ్రీధర్ మాట్లాడుతూ, హిందీ పండిట్ ట్రైనింగ్ కాలేజీలను పునరుద్ధరించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిమంది హిందీ పట్టబద్రులు హిందీ ఎల్పీ సెట్ న్రాజజు కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జాతీయ భాష హిందీ అభివృద్ధికి సహకరించాలని శ్రీధర్ కోరారు. విశ్రాంత జిల్లా అధికారి సురంగి మోహనరావు,విద్యా సంస్థల అధిపతి బరాటం లక్ష్మణరావు, సీనియర్ రాజకీయ నాయకులు సవలాపురపు వెంకటరమణ మాదిగ, మున్సిపల్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయిని పి. ఇందిరామణి, మంచ్ గౌరవాఅధ్యక్షులు దొంతం పార్వతీశం, తెరవే ప్రధాన కార్యదర్శి ఆర్.వి. రమణమూర్తి, హిందీ ఫోరం కన్వీనర్ ఐ. సంతోష్ కుమార్, ఇస్కాఫ్ ప్రతినిధులు ఎం.వి. మల్లేశ్వరరావు, బుడుమూరు రాజు, హిందీ మంచ్ ప్రధాన కార్యదర్శి రొంపివలస రామారావు,






ఏపీ ఇంటలెక్చువల్స్ ఫోరం ప్రతినిధులు పుక్కళ్ళ లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.

# ఏది నిజమైన సంక్రాంతి ?

ఇంటినిండా గాదెలనిండా
ధనరాశులుంటే సరిపోదు...
గుండెల నిండా సుఖశాంతులు
పచ్చని పంటలుగా పండాలి...

ఇంట సభ్యుల మధ్య
సత్సంబంధాలుంటే సరిపోదు...
అందరి గుండెల్లో అనురాగం
ఆప్యాయత -- ఆత్మీయతల
పండువెన్నెల విరబూయాలి...

పగలు ప్రతీకారాలు లేని
స్వచ్ఛమైన
మానవ సంబంధాలుంటే
సరిపోదు...
ఆ మనుషులందరూ
మానవీయ
విలువలకు మణిదీపాలై
వెలగాలి...

పదిమందికి ప్రేమ
పంచితే సరిపోదు...
పేదలకూ
అనాథలకూవిధవలకూ
వికలాంగులకూ
ఆశ్రయంగా
నిలిచే ధర్మదాతలుగా
మారాలి...

ఇంట కలతలుఅబశ్రీశ్రీ
కన్నీళ్లేకుంటే
సరిపోదు...
అందరూ స్వచ్ఛమైన
నవ్వుల్నిపంచుకునే
ఆ ఇంట ప్రశాంతత
ప్రేమానురాగాలు
గంగలా ప్రవహించాలి
మానవత్వపు
పరిమళాలను లోకమంతా
వెదజల్లాలి...

అదే నిజమైన మకర
సంక్రాంతి....
అప్పుడౌజీవితానికొక నవ్య
క్రాంతి...

(అందరికీ సంక్రాంతి
శుభాకాంక్షలు.)



కవి రత్న
సాహిత్య ధీర,
సహస్ర కవి భూషణ్,
**పోలయ్య కూకట్లపల్లి,**
అత్తాపూర్, హైదరాబాద్

# భోగి - గొబ్బెమ్మలు - పౌష్య లక్ష్మి



మార్గశిర, పుష్య మాసాలు హేమంత ఋతువుకదా! గజ గజ వణికించే చలిరోజుల్లో తెల్లవారుజాముననే మేల్కొనడం, స్నానాదికాలు చేసుకొని గ్రామ ప్రదక్షిణాలు చేయడం అనాదిగా వస్తున్న ఆచారం. సూర్యుడు ధనూరాశిలో ఉండే నెలరోజులు 'ధనర్మాసం'గా విష్ణాలయాలు విశేష పూజాదికాలతో భక్తుల సందడితో కోలాహలంగా ఉంటాయి. ధనుర్మాసమంతా దేవాలయాలలో తెల్లవారు జామునే పూజాదికాలు నరవేర్చి, పొంగలి నివేదన చేసి వినియోగం చేస్తారు. సంక్రాంతి సంబరాలలో గొబ్బిళ్ళు పెట్టడం చాలా ప్రాముఖ్యతనిస్తారు. ఈ సంక్రాంతి కాలంలో ఈనే గోవుల గోమయం క్రిమికీటకనాశిని, అందుకే మన సంప్రదాయంలో ఏ నెలలోనూ లేని తీరుగా ఈ నెలలోనే గొబ్బెమ్మలని పెట్టాలన్నారు. ఈ గొబ్బెమ్మలన్నీ – గోపికా బొమ్మలకి సంకేతం. 'గోపి' అనే సంస్కృత పదం నుంచి పుట్టించి ఈ గొబ్బెమ్మ అనే పదం.
కన్నెపిల్లలు ఆవుపేడతో చిన్న ముద్దలు చేసి ఆ గొబ్బెమ్మలని /ముగ్గుల మీద గుండ్రని ఆకారంలో ఉంచుతారు. ఈ గుండ్రంగా ఉన్న గొబ్బెమ్మలన్నింటికీ మధ్యలో ఓ పెద్ద గొబ్బెమ్మ కనిపిస్తుంది. ఈ గొబ్బెమ్మలందరూ కృష్ణుని భక్తురాండ్రనీ, ఆ మధ్యలో ఉన్న పెద్ద గొబ్బెమ్మ కర్కాటక లగ్నంలో తులసీ వనంలో పూర్వ ఫల్గున నక్షత్రంలో పుట్టిన 'గోదాదేవి' అని, ఈ గొబ్బెమ్మలలోని సంకేతం. మన మహర్షులు గోవు పేడలో కూడా భగవంతుని దర్శించుకొనే సాంకేతిక దృష్టిని అలవర్చినారు. మన భారతీయ సంప్రదాయం ఎంత గొప్పది కదా!
తెలుగు ఆడపడుచులు వాకిళ్ళలో పేడతో కళ్ళాపుచల్ల, రకరకాల రంగవల్లులతో రంగు రంగుల ముగ్గులను తీర్చిదిద్ది, ఆ ముగ్గులపై పేడతో చేసిన ముద్దలను పెట్టి, పసుపు కుంకుమలను అద్ది, మధ్యలో బంతి, గుమ్మడి, చేమంతి పువ్వులను గుచ్చి గొబ్బెమ్మలను చేయడం, కన్నెపిల్లలు తమ కోర్కెలు తీరడంకోసం "సుబ్బి గొబ్బెమ్మ శుభముల నియ్యవే / మొగలి పూరేకంటి మొగుణ్ణివ్వవే' అంటూ గొబ్బి చుట్టూ ప్రదక్షిణలు చేసి గొబ్బి పూజలు చేస్తారు."అష్టదిశలకు ప్రాకు అష్టదళ పద్మాన / అష్టగ్రహముల కాధిపత్యమ్ముగట్టి / సూర్యదేవుని చుట్టు కొలువు నిండాలి /కాలచక్రము చూపు సంక్రాంతి ముగ్గు / బాలపాపలు బాలభానునితో లేచి / గోకుల గోమయము గొబ్బిళ్ళు చేసి / పసుపు కుంకుమలద్ది బంతిపూ దిద్ది / ఆటపాటల ముగ్గులాడెదరు గొబ్బిళ్ళ / రంగు రంగుల రంగవల్లే / పాలపొంగుల పాలవెల్లీ పండితులు గొబ్బెమ్మలగురించి వర్ణించారు. " అంటూ కవి
ఈ గొబ్బెమ్మలని ప్రతి తెల్లవారుజామునా తీసి భద్రపరిచి వీటితో మాత్రమే మాఘశుద్ధ సప్తమి, రథసప్తమి నాడు అంటే సూర్యుని పుట్టిన రోజున పాలని కాచి, బెల్లం వేసి పరమాన్నాన్ని తయారుచేసి దైవానికి నివేదించడం. ఈ ఆరాధన వల్ల సూర్యలోకానికి వెళ్ళగల అవకాశం ఉందని చెప్పడానికి సంకేతం. ధనుర్మాసమంతా ముగ్గులు వేయడం, గొబ్బెమ్మలు పెట్టడంతో కళకళలాడుతూ సందడి సందడగా కనబడుతుంది. నెల రోజులు సాగే ధనుర్మాస సందడి 'సంక్రాంతి'తో ముగుస్తుంది. గోదాదేవి ధనుర్మాస వ్రతం ఆచరించి 'భోగి పండుగనాడు ఫలంతం పొందినట్లు చెప్తారు. అందువల్ల భోగి పండుగ శ్రీ మహావిష్ణువుకు చాలా ప్రీతిపాత్రమైంది.
గోదాదేవి భక్తికి మెచ్చిన శ్రీ మహావిష్ణువు ఆమెను పరిణయమాడటంవల్ల, భోగినాడు దక్షిణాదిలోని విష్ణాలయాలలో ప్రతి ఏటా శ్రీరంగనాయకస్వామితో గోదాదేవి కళ్యాణం సంప్రదాయ బద్ధంగా జరిపిస్తుంటారు. బొమ్మల కొలువులు, అభ్యంగన స్నానం, పొంగలి నివేదన, భోగిపళ్ళు, వాయనాలు, బొమ్మల కొలువులు, గొబ్బిపూజ తదితర అంశాలతో భోగి పండుగ ఆనందంగా గడుస్తుంది.
మరునాడు అతి విశిష్టమైన పర్వపురోజులు ఇదే ఉత్తరాయణ పుణ్యకాలమైన 'సంక్రాంతి'. సూర్యుడు మకరరాశిలో ప్రవేశించేరోజు, ఈ నాటితో దక్షిణాయనం ముగిసి ఉత్తరాయణం ప్రారంభమవుతుంది. ఈ రోజు స్వర్గంలో వాకిళ్ళు తెరుస్తారని, ఈనాడు మరణించిన వారు నేరుగా స్వర్గానికి వెళ్తారని, అందుకే మహాభారతంలో భీష్ముడు కురుక్షేత్ర సంగ్రామంలో నేలకూలినా ఉ త్తరాయణ పుణ్యకాలం కోసం ప్రాణాలు బిగపట్టుకొని ఆనాడు స్వర్గస్తుడయ్యారు. ఈనాడు పితృదేవతలకు దర్పణంవిడుస్తారు. సంక్రాంతి రోజుల కొత్తబియ్యంతో పొంగలి వండి సంక్రాంతి లక్ష్మికి నైవేద్యం పెడతారు. వామనుడిచే పాతాళానికి పంపబడ్డ బలిచక్రవర్తి భూమిపైకొచ్చి తిరుగుతూ, కన్నెపిల్లలకు వరాలిస్తాడని విశ్వాసం. అందుకే ఈ రోజు కన్నెపిల్లలు తరారాస్నానం చేసి, నూతన వస్త్రాలు ధరించి వాకిళ్ళముందు నిలబడతారు. ముత్తైదువతనంకోసం స్త్రీలు ఈనాడు సుగంధ ద్రవ్యాలు దానం చేస్తారు.సంక్రాంతి మరునాడు 'కనుమ' పండుగ. కర్షకులకు ప్రీతిపాత్రమైన పర్వదినం.
ప్రాతఃకాలన్నే లేచి పశువుల కొట్టాలు శుభ్రంచేసి, అలికి ముగ్గులుపెట్టి పశువులను కడిగి అలంకరించి పసుపు కుంకుమలద్ది, వాటికిపొంగలి నివేదన చేస్తారు.
హరిదాసు కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, జంగమదేవరలు, బుడబుక్కలవాళ్ళు, కొత్త అల్లులు ఇంటికి రావడం ఇలా జరుపుకునే ఈ మకరసంక్రాంతి పండుగ పెద్ద పండుగేమరి. మన భారతీయ సంప్రదాయంలో సంక్రాంతి పండుగకు ఓ విశిష్టస్థానం ఉంది. మనకున్న పండుగలన్నీ దైవసంబంధమైతే-ఈ సంక్రాంతి, ఉగాది పండుగలు ప్రకృతికీ, మానవునికీ మధ్య ఉన్న అవినాభావ సంబంధాన్ని సూచించేపండుగలు.

వ్యాసకర్త
ఆధ్యాత్మిక
సాహిత్య
వ్యాసభూషణ్,
ఆధ్యాత్మక
సాహిత్య
సామ్రాట్
కావ్యసుధ,
హైదరాబాద్,
సెల్ 92473 13488



# సేవా రంగంలోనూ ముందుండే బీజేపీ నాయకత్వం

- నిరుపేదలకు అండగా పోకతోట సింహాచలం సేవా హస్తం
- యాచకులు, వృద్ధులకు బిస్కెట్లు, దుప్పట్లు పంపిణీ
- నిస్వార్థ సేవతో ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం





**నవతరం శ్రీకాకుళం**

నిరుపేదలు, వృద్ధులు, యాచకులకు అండగా నిలుస్తూ బీజేపీ నాయకుడు, ప్రముఖ వ్యాపారవేత్త, రవితేజ డెవలపర్స్ అధినేత, ాూఎం నేషనల్ కన్వీనర్ పోకతోట సింహాచలం సేవా కార్యక్రమాలతో ముందుకు సాగుతున్నారు. సోమవారం శ్రీకాకుళం నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న యాచకులకు పిల్లలతో పాటు వృద్ధులకు బిస్కెట్లు, దుప్పట్లు పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.
రియల్ ఎస్టేట్ రంగంలోనే కాదు, సేవా రంగంలోనూ తనదైన శైలితో ముందుండే నాయకుడిగా పోకతోట సింహాచలం గుర్తింపు పొందారు. కష్టం వచ్చినప్పుడు "నేనున్నాను" అనే భరోసాతో సహాయ సహకారాలు అందిస్తూ నిస్వార్థ సేవా మార్గాన్ని అనుసరిస్తున్నారు. పోకతోట సింహాచలం అనే పేరు వినగానే ప్రజలకు ముందుగా గుర్తొచ్చేది నిస్వార్థత, సేవాభావం, ఆధ్యాత్మిక చింతన అని స్థానికులు పేర్కొంటున్నారు.
ఆపద సమయంలో ఆపన్న హస్తంగా నిలుస్తూ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న వ్యక్తిగా ఆయన సేవలు నిలుస్తున్నాయి. ఈ కార్యక్రమంలో కణితి విష్ణుమూర్తి, ముద్దాడ సింహాచలం, జై చంద్ర, ధనుంజయ్, విజయ్‌తో పాటు రవితేజ డెవలపర్స్ మార్కెటింగ్ మిత్రులు పాల్గొన్నారు.

# విద్యారంగమే ప్రధాన ఆశయంగా ఫోరం కృషి

## - ఏపీ ఐఎఫ్ అధ్యక్షులు సురంగి మోహనరావు



**నవతరం శ్రీకాకుళం,**

విద్యారంగం ప్రధాన ఆశయంగా ఏపీ ఇంటెలెక్టువల్స్ ఫోరం (ఏపీఐఎఫ్) పనిచేస్తుందని ఫోరం అధ్యక్షులు సురంగి మోహనరావు అన్నారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక బి.కే.ఎస్ జూనియర్ కాలేజీలో జరిగిన ఏపీ ఐఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశానికి అధ్యక్షత వహించి సురంగి మోహనరావు మాట్లాడారు. విద్య, వైద్యం, జాతీయ సమైక్యత, వ్యవసాయం, యువశక్తి తదితర లక్ష్యాలతో విద్యావంతులు వేదిక పనిచేస్తుందని వివరించారు. పట్టభద్రులు, వివిధ రంగాల నిపుణులు, ఉన్నత విద్యావంతులు ఏపీ ఐఎఫ్ లో జాయిన్ అవ్వాలని మోహనరావు కోరారు. కార్యదర్శి పుక్కళ్ళ లక్ష్మణ్ మాట్లాడుతూ, త్వరలో కార్యవర్గాన్ని విస్తరించి, పలు కార్యక్రమములు చేపట్టనున్నట్టు వివరించారు.
కార్యక్రమంలో విశ్రాంతి డీఈవో బలివాడ మల్లేశ్వరరావు, విద్యావేత్త బరాటం లక్ష్మణరావు, ఎస్వీ రమణ మాదిగ, కోనే శ్రీధర్, దొంతం పార్వతీశం, ఫోరం ప్రతినిధులు పూడి జనార్ధనరావు, పెదపెంకి శ్రీరామ్ కుమార్, ఈశ్వర్ ఆర్ట్స్ ఈశ్వరరావు, ఎం.వి.మల్లేశ్వరరావు, తెరవే కార్యదర్శి ఆర్.వి.రమణ మూర్తి, ఇస్కాఫ్ ప్రతినిధులు బుడుమూరు రాజు, కే. భాస్కరరావు, బుడుమూరు శ్రీరామ్ మూర్తి, సిపాన రామారావు, సున్నపు చిన్నారావు, సిరిగిరి నవ చైతన్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఇటీవల జరిగిన మూడవ ప్రపంచ తెలుగు మహాసభల్లో తెలుగు పాటల విభాగంలో ప్రతిభ చాటిన జిల్లాకు చెందిన కూన భాస్కరరావును సభ్యులు ఘనంగా సత్కరించారు.



# వనభోజన మహోత్సవ వేడుకలు




**నవతరం శ్రీకాకుళం**

శ్రీకాకుళం నగర శివారులో గల రాగోలు సమీపంలో కార్తికేయ శివం థెరపీ సెంటర్ వారి ఆధ్వర్యంలో ఆదివారం వనభోజన మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివం థెరపీ సెంటర్ చిన్నారులు, సిబ్బంది, తదితరులు వారి కుటుంబ సభ్యులతో కలిసి పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కార్తికేయాస్ సంస్థల చైర్మన్ ఉ శ్రీకాకుళం జిల్లా ప్రముఖ దంత వైద్య నిపుణులు డా. పొదుగు కళ్యాణ చక్రవర్తి గారు పాల్గొని శివం థెరపీ సెంటర్ నెలకొల్పి ఐదు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా విశిష్ట సేవలు నిర్వహించిన సీనియర్ సభ్యులను సత్కరిస్తూ వారి సేవలను ఎంతగానో కొనియాడారు. అనంతరం సభ్యులను ఉద్దేశించి ప్రసంగిస్తూ... అందరూ ఈ విధంగా ఒక చోటకు చేరి వన భోజన కార్యక్రమాన్ని సామూహికంగా నిర్వహించుకోవడం ఎంతో ఆనందదాయకమని తెలిపారు. ఈ మహోత్సవంలో శివం థెరపీ యాజమాన్యం చిన్నారులకు, వారి తల్లిదండ్రులకు ఆహ్లాదకరమైన ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో శివం థెరపీ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి నవ్య హారిక, ట్రస్ట్ సభ్యులు శివ, సూర్యకళ గారు, బోధనా సిబ్బంది మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉన్నతే ఉపాధ్యాయుల ఆనందం

- రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఎస్. అన్నయ్య మాస్టారు
- ఉల్లాసంగా జర్జంగి జడ్పీహెచ్ఎస్ స్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయకలయిక




**నవతరం-కోటబొమ్మాళి**

తన తన వద్ద చదువు నేర్చుకున్న విద్యార్థులు ఉన్నత స్థితిలో ఉన్నప్పుడే ప్రతి ఉపాధ్యాయునికి ఆనందమని జర్జంగి జడ్పీహెచ్ఎస్ స్కూల్ పూర్వపు ప్రధాన ఉపాధ్యాయులు సీపాన అన్నయ్య మాస్టారు అన్నారు. 2000 - 2001 ఎస్ ఎస్ సీ జర్జంగి జడ్పీహెచ్ఎస్ విద్యార్థుల ఆత్మీయ కలయిక కార్యక్రమం సోమవారం పాఠశాల ఆవరణలో నిర్వహించారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 25 ఏళ్ల అనంతరం అందరూ ఒకే వేదిక వద్ద కలుసుకొని నాటి ఉపాధ్యాయులను సన్మానించుకొని, నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఉల్లాసంగా గడిపారు. ఇందులో భాగంగా నాటి ఉపాధ్యాయులను సన్మానించుకున్నారు. ఈ సందర్భంగా అన్నయ్య మాస్టారు మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయునికి తన వద్ద విద్యాబుద్ధులు నేర్చుకున్న విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉన్నప్పుడే ఆత్మసంతృప్తి కలుగుతుందని అన్నారు. విద్యార్థి దశ నుంచి మంచి నడవడికతో విద్యను అభ్యసిస్తే ప్రతి ఒక్కరూ ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సూర్యనారాయణ, సత్యనారాయణ, రమణమూర్తి, దాలినాయుడు, పోలినాయుడు, రమణమ్మ, అమ్మన్నమ్మ, ధర్మారావు, అప్పలనాయుడు, త్రినాథ్, రాజేష్, కరుణాకర్, వెంకట్రావు, నాగరాజు, పూర్వపు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఐతం కళాశాలలో స్వామి వివేకానంద విగ్రహానికి ఘన నివాళులు

## డైరెక్టర్ ప్రో. వి వి నాగేశ్వరరావు

**నవతరం టెక్కలి**



జాతీయ యువజన దినోత్సవ సందర్భంగా టెక్కలి సమీపంలోని ఆదిత్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ (ఐతంకళాశాలలో) స్వామి వివేకానంద విగ్రహానికి ఘనంగా నివాళులర్పణ కార్యక్రమం నిర్వహించారు. జ్ఞానప్రకాశంతో యువతను ప్రేరేపించిన మహనీయునికి పూలమాల వేసి కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరావు ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా డైరెక్టర్ నాగేశ్వరావు మాట్లాడుతూ, స్వామి వివేకానంద జీవన సందేశాలు నేటి యువతకు దిశానిర్దేశకమని అన్నారు. ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, సేవాభావంతో కూడిన ఆయన ఆలోచనలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి బాటలు వేస్తాయని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు విలువలతో కూడిన విద్యను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎస్. మారుతి ప్రసాద్, డీన్ డా. శాంతికుమార్, ఎన్ సి సి శిక్షణా ధికారి భుజంగ,రావు తొ పాటు పాటు కళాశాల అధ్యాపకులు, విభాగాధిపతులు, సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని స్వామి వివేకానందులకు ఘన నివాళులు అర్పించారు.

# గిరిజన చైతన్య వేదిక నూతన కార్యవర్గ ఎన్నిక

-గిరిజన బిడ్డలందరం కలిసి ఐక్యత భావంతో ముందుకు వెళ్లాలి - అధ్యక్షులు బైరిసింగి ధరణి




**నవతరం టెక్కలి**

స్థానిక టెక్కలి మండల కేంద్రములో గిరిజన చైతన్య వేదిక నూతన కార్యవర్గ ఎన్నిక సమావేశం నిర్వహించడం జరిగింది. గిరిజన చైతన్య వేదిక వ్యవస్థాపకులు కొచ్చ శ్రీను వాసరావు, అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బైరసింగి లక్ష్మీనారాయణ, చౌదరి లక్ష్మీనారాయణ హరిపురం ఆనందరావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా గిరిజన చైతన్య వేదిక నూతన అధ్యక్షులుగా బైరసింగి ధరణి ఉపాధ్యక్షులుగా సవర సంపత్, జె.కుమారి, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మీపురం రామచంద్రరావు, కోశాధికారిగా లక్ష్మీపురం పాపారావు, కన్వీనర్ గా సవర నారాయణరావు, జాయింట్ సెక్రెటరీ సవర నీలకంఠశీ, జన్ని భీమారావు సెక్రెటరీలు రింపి గౌరేష్, జె, రవికుమార్, రంకిని రామారావు, మొదలగు వారిలో నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది, గిరిజన చైతన్య వేదిక వ్యవస్థాపకులుకొచ్చ శ్రీనివాసరావు మాట్లాడుతూ గిరిజనులకు చైతన్య పరుస్తూ అభివృద్ధి,ఐక్యతకు పాటుపడాలని ఈ కార్యక్రమంలో చెప్పడం జరిగింది చెప్పడం జరిగింది.

ఈ కార్యక్రమంలో చౌదరి లక్ష్మి నారాయణ, హరిపురం ఆనందరావు, బోరసింగి లక్ష్మీనారాయణ, తులసీరావు, గూడ ఎండయ్య, దుర్యోధనరావు, భరత్ కుమార్, జె. పరమేశ్వరరావు, గేదెల రమణమూర్తి, జె. సుజాత, ఉద్యోగులు, మెంబర్స్ గిరిజన సంఘ నాయకులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువ దినోత్సవం సందర్భంగా ఘన నివాళులు

**నవతరం-శ్రీకాకుళం**




స్వామి వివేకానంద జయంతి మరియు జాతీయ యువ దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీకాకుళం భారతీయ యువమోర్చ జిల్లా అధ్యక్షుడు ధన్నాన మదన్ మోహన్ ఆధ్వర్యంలో శ్రీకాకుళం సూర్యమహల్ జంక్షన్‌లో ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా బీజేపీ అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు మాట్లాడుతూ, భారతదేశ యువతలో ఆత్మవిశ్వాసం, నిర్భయ స్ఫూర్తిని రగిలించిన గొప్ప ఋషి, ఆలోచనాపరుడు, జాతి నిర్మాత స్వామి వివేకానంద అని పేర్కొన్నారు. యువత మనస్సులను మేల్కొల్పడానికి తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయుడిగా ఆయనను కొనియాడారు. వ్యక్తిత్వ బలం, క్రమశిక్షణ, సమాజానికి సేవా భావాన్ని అలవర్చుకోవాలని స్వామి వివేకానంద యువతను ప్రేరేపించారని తెలిపారు. ఆత్మవిశ్వాసం, కృషి, నైతిక ధైర్యంతో పరిమితులను అధిగమించి దేశానికి, మానవాళికి సేవ చేయాలనే ఆయన పిలుపు తరతరాల యువతకు స్ఫూర్తినిస్తూనే ఉందని అన్నారు. అనంతరం విశ్వ హిందూ పరిషత్ కార్యాలయంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పైడి వేణుగోపాల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అట్టాడ రవిబాబు, సెవ్వనా ఉమామహేశ్వరి, పూర్వ జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు, బీజేపీ నాయకుడు పోకతోట సింహాచలం, యువమోర్చ జిల్లా అధ్యక్షుడు ధన్నాన మదన్, జిల్లా ఉపాధ్యక్షుడు బైరి అప్పారావు, ఓబీసీ మోర్చా రాష్ట్ర సహ కన్వీనర్ సురేష్ సింగ్, శ్రీకాకుళం వెస్ట్ మండల అధ్యక్షుడు చింతాడ భూషణ్, సెంట్రల్ మండల అధ్యక్షుడు టేకి మాధవ్, ఈస్ట్ మండల అధ్యక్షురాలు కనుగుల లలిత కుమారి, శ్రీకాకుళం రూరల్ మండల అధ్యక్షుడు గొల్లంగి అసిరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రఖ్యాత ఆధ్యాత్మిక నాయకుడు స్వామి వివేకానంద

ఇస్కఫ్ జిల్లా అధ్యక్షులు బి.వి.ఎస్.ఎన్.రాజు




**నవతరం-శ్రీకాకుళం**

స్వామి వివేకానంద (నరేంద్ర నాథ్ దత్తా) ప్రఖ్యాత ఆధ్యాత్మిక నాయకులని ఇస్కఫ్ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు బి.వి.ఎస్.ఎన్.రాజు పేర్కొన్నారు. సోమవారం యువజన దినోత్సవం సందర్భంగా స్థానిక ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఇస్కఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో యువజన దినోత్సవ ఉత్సవాలు జరిగాయి. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడు వివేకానంద అన్నారు. వివేకానంద వేదాంత, యోగ తత్త్వ శాస్త్రములలో సమాజముపై అత్యంత ప్రభావము కలిగించిన వ్యక్తి గా అభివర్ణించారు. జిల్లా గౌరవ అధ్యక్షులు బుడుమూరు శ్రీరామమూర్తి మాట్లాడుతూ హిందూ తత్వ చరిత్ర, భారతదేశ చరిత్రలలోనే ఒక ప్రముఖ వ్యక్తి వివేకానందుడన్నారు. ఇస్కఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సీపాన రామారావు మాట్లాడుతూ రామకృష్ణ మఠం వ్యవస్థాపకుడు, భారతదేశాన్ని జాగృతము చెయ్యడమే కాకుండా అమెరికా, ఇంగ్లాండులలో యోగ, వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసముల ద్వారా, వాదనల ద్వారా పరిచయము చేసిన ఖ్యాతి గడించిన వ్యక్తి స్వామి వివేకానంద అన్నారు. గురువు గారి కోరిక మేరకు అమెరికాకు వెళ్ళి అక్కడ హిందూ మత ప్రాశస్త్యం గురించి ఎన్నో ఉపన్యాసాలు ఇచ్చిన వ్యక్తిగా, భారతదేశాన్ని ప్రేమించి, భారతదేశం మళ్ళీ తన ప్రాచీన ఔన్నత్యాన్ని పొందాలని ఆశించిన వారిలో ముఖ్యులు స్వామి వివేకానంద అన్నారు. అతని వాగ్ధాటికి ముగ్ధులైన అమెరికా ప్రజానీకం ఆరోజుల్లోనే అతనికి బ్రహ్మరథం పట్టిందన్నారు. ప్రముఖ వ్యాపారవేత్త జామి రాధాకృష్ణ మాట్లాడుతూ వివేకానందునికి ఎంతో మంది అతనికి శిష్యులయ్యారన్నారు. పాశ్చాత్య దేశాలలోకి అడుగు పెట్టిన మొదటి హిందూ సన్యాసి వివేకానందుడని, తూర్పు దేశాల తత్త్వమును షికాగోలో జరిగిన ప్రపంచ మత జాతర (పార్లమెంట్ ఆఫ్ వరల్డ్ రెలిజియన్స్) లో 1893 లో ప్రవేశపెట్టాడన్నారు. అక్కడే షికాగోలోను, అమెరికాలోని ఇతర ప్రాంతాలలోను ప్రజల అభిమానాన్ని చూరగొన్నాడన్నారు. తిరిగి భారత దేశం వచ్చి రామకృష్ణ మఠాన్ని స్థాపించి దీని ద్వారా భారత యువతకు దిశా నిర్దేశం చేసిన మహోన్నత వ్యక్తి వివేకానందుడన్నారు. జీవించివున్న ముప్పై తొమ్మిది ఏళ్ళ వయసు లోనే అతను చేసిన సేవలకు గుర్తింపుగా 1984 లో భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని "జాతీయ యువజన దినోత్సవం"గా ప్రకటించిందన్నారు.

# నిస్సహాయకులకు "సంక్రాంతి" కానుక

- అనాధులకు స్వెట్టర్, మంకీ టోపీలు పంపిణీ

**నవతరం-శ్రీకాకుళం**



శ్రీకాకుళం జిల్లా, కొత్తూరు మండలం, మెట్టూరు గ్రామానికి చెందిన దేశ సంరక్షకుడు గురుబెల్లి.రాము, హేమ దంపతులు సంక్రాంతి కానుకగా నిస్సహాయకులకు స్వెట్టర్, మంకీ టోపీలను అందించారు. స్థానిక గొంటి వీధిలోగల పట్టణ నిరాశ్రయుల భవనంలో అభాగ్యులకు, నగరంలో పలు ముఖ్య కూడలిలో తలదాచుకుంటున్న నిస్సహాయకులకు, చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని స్వెట్టర్, మంకీ టోపీలను అందించామని, గురుబెల్లి.రాము, హేమ దంపతులు సంక్రాంతిని పురస్కరించుకొని చిరు సేవ చేశామన్నారు. ముందస్తు సంక్రాంతిని వీరితో జరుపుకోవటం ఆనందంగా ఉందని, ఇందుకు రెడ్ క్రాస్ ప్రతినిధి నంది.ఉమా శంకర్ సహకరించారన్నారు. పండగ వాతావరణం అందరిలో కనిపించాలని, పేదల కళ్ళల్లో ఆనందం చూడాలనేదే ముఖ్య ఉద్దేశ్యమన్నారు.

ఈ సేవా కార్యక్రమంలో గురుబెల్లి.రాము, హేమ దంపతులు, రెడ్ క్రాస్ ప్రతినిధి నంది.ఉమా శంకర్, నైట్ షెల్టర్ నిస్సహాయకులు పాల్గొన్నారు.

Printed by **SIRIGIRI VARADARAJU**, and published by **SIRIGIRI VARADARAJU**, on behalf of **SIRIGIRI VARADARAJU**, and printed at : Kranthi Publications, D.No.2-504/1, **Aditya Nagar** Colony, **Arasavilli,** Srikakulam,Srikakulam dist. ANDHRA PRADESH STATE - 532 401, **Published at :** Kranthi Publications, D.No.2-504/1, Srikakulam dist. ANDHRA PRADESH STATE - 532 401, Editor : **SIRIGIRI VARADARAJU**, Email: navataramraju@gmail.com, **Cell : 9959007255, 8340844777**